# గాలిలో దీపంలా ఆడపిల్లల మాన ప్రాణాలు !

- రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా?
- ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఫైర్
- విశాఖపట్నంలో వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి
- నాలుగు నెలలకే మహిళా రక్షణ గాలికొదిలేశారు
- దిశ యాప్ ఉంటే బద్వేలులో బాలిక బ్రతికి ఉండేది
- ప్రభుత్వం ఇప్పటికైనా దిశ చట్టాన్ని అమలు చేయాలి
- కేంద్రంపై ఒత్తిడి చేసి,చట్టాన్ని ఆమోదింపచే యాలి
- మహిళల భద్రతకు విఘాతం కలిగితే ఊర్కోబోం
- ప్రజలు, మహిళలతో కలిసి పోరాటాలకు దిగుతాం
- ప్రెస్‌మీట్‌లో వరుదు కళ్యాణి హెచ్చరిక

**స్టాప్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 20** :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు, ప్రమాద కరస్థాయికి చేరాయని, ఆడపిల్లల ప్రాణాలు గాలిలో దీపంలా ఉన్నాయని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆక్షేపించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం, సీఎం ఉన్నారా? అని ఆమె మండిపడ్డారు. వరసగా అత్యాచార ఘటనలు, దారుణహత్యలు జరుగుతున్నా హోం మంత్రి కానీ, ఆడపిల్లల రక్షణకు కంకణం కట్టుకున్నాన ని ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కానీ స్పందించడం లేదని దుయ్యబట్టారు. నాలుగు నెలలకే మహిళల రక్షణను గాలికి వదిలేశారన్న ఎమ్మెల్సీ, దిశ యాప్ ఉండి ఉంటే బద్వేల్‌లో దారుణహత్యకు గురైన బాలిక బ్రతికి ఉండేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి చేసి, దిశ చట్టాన్ని ఆమోదింప చేసి, అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశా రు. రాష్ట్రంలో మహిళల భద్రతకు విఘాతం కలిగితే ఊర్కోబోమన్న వరుదు కళ్యాణి.. ప్రజ లు, మహిళలతో పోరాడతామని ప్రకటించారు.



రాష్ట్రంలో అసలు ఆడపిల్లలు బ్రతకాలా? వద్దా? అన్న సందేహం కలుగుతోందని, అందుకు టీడీపీ కూటమి నాలుగు నెలల దారుణ పాలన లో చోటు చేసుకున్న అనేక ఘటనలు కారణ మని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షు రాలు చెప్పారు. హోమ్ మంత్రి అనిత సొంత నియోజకవర్గంలో ఇద్దరు మహిళలకు బట్టలు దదీసి కొట్టినా స్పందించ లేదని, పక్క నియోజక వర్గంలో బాలిక అదృశ్యమైనా పట్టించుకోలేదని, కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని గుర్తు చేశారు. మాఫియాలా మారి ఎక్కడికక్కడ ఇసుక, మద్యం ద్వారా దోచుకోవడం తప్ప మహిళలు రక్షణ ప్రభుత్వానికి పట్టదా? అని నిలదీశారు.ఎంతసేపూ జగన్‌ని విమర్శించడం, వెకిలిగా మాట్లాడడం తప్ప, హోం మంత్రి చేస్తోంది ఏమీ లేదని, వ్యిధి నిర్వహణలో ఆమె దారుణంగా విఫలమయ్యారని వరుదు కళ్యాణి తెలిపారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ వాష్‌రూమ్‌ల్లో హిడెన్ కెమెరాలతో 300 మంది విద్యార్థినిలు ఆందోళన చేసినా పట్టించుకోలేద ని, నంద్యాల జిల్లా మచ్చుమర్రిలో అదృశ్యమైన బాలిక మృతదేహం ఇప్పటికీ దొరకలేదని, గుర్తు చేశారు. అసలు తాము మహిళలకు రక్షణ కల్పించగలమా? లేదా? అన్నది కూటమి ప్రభు త్వం తేల్చి చెప్పాలని వరుదు కళ్యాణి కోరారు. వీకెండ్ అయితే చాలు సీఎం, డిప్యూటీ సీఎం విశ్రాంతి కోసం పక్క రాష్ట్రానికి వెళ్లిపోతారని, ఇక్కడ ఏం జరిగినా పట్టించుకోరని దుయ్య బట్టారు.గత ప్రభుత్వ హయాంలో మహిళలు, బాలికల రక్షణ కోసం దిశ యాప్ రూపొందించ డమే కాకుండా, ప్రత్యేకంగా 12 దిశ పోలీస్ స్టేషన్లు, 12 మహిళా కోర్టులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, దిశ పోలీసులకు 900 బైక్‌లు,168 బొలెరో వాహనాలతో ఒక వ్యవస్థ ఏర్పాటు చేశారని వరుదు కళ్యాణి గుర్తు చేశారు. 12 దిశ పోలీస్‌స్టేషన్లలో డీఎస్పీ స్థాయి అధికారులను నియమించారని తెలిపారు. దీంతో ఎంతో మంది ఆడపిల్లలను ఆపద నుంచి కాపాడడం జరిగిందన్న ఆమె, కూటమి ప్రభుత్వంలో చివరకు ఒక సీఐ తల్లికి కూడా రక్షణ లేదని గుర్తు చేశారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పార్వతీపురంలో నేడు మెగా జాబ్ మేళా...



జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 20 :** పార్వతీపురం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు మెగా జాబ్ మేళా జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ,డిగ్రీ,ఎం.బి.ఎ చదువుకుని 18 - 30 స%శీ%.ల మధ్య గల నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చని చెప్పారు. ఈ జాబ్ మేళాకు 18 రకాల కంపెనీలకు చెందిన ప్రతినిధులు అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలకు ఎంపిక చేసుకుంటారని తెలిపారు.అక్టోబర్ 21వ తేదీ
ఉదయం 9.00గం.లకు శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా ప్రారంభం అవుతుందని అన్నారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను https://skilluniverse.apssdc.in వెబ్ సైట్లో నమోదు చేసి, రిఫరెన్స్ నెంబరుతో పాటు అభ్యర్థి బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్ ప్రతులను, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరుకావాలన్నారు. ఇతర వివరములకు 63051 10947, 89788 78557 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# పోలీస్ మెన్స్ వెయిటింగ్ హాల్ ను ప్రారంభించిన..



నగర పోలీసు కమీషనర్ శంఖబ్రాత బాగ్చి ఐ.పి.ఎస్




**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబర్ 20 :** విశాఖ నగర ఆర్మడ్ రిజర్వ్ ఆవరణలో పోలీస్ మెన్స్ వెయిటింగ్ హాల్ ను నగర పోలీసు కమీషనర్ డాక్టర్ శంఖబ్రాత బాగ్చి ఐ.పి.ఎస్ ప్రారంభించారు. సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చే సిపి, తాను ఇచ్చిన ఫోన్ నెం. 7995095799కు అందిన వినతుల మేరకు పోలీస్ మెన్స్ వెయిటింగ్ హాల్ నిర్మాణం త్వరితగతిన చేపట్టి, ఈ రోజు ప్రారంభించడం జరిగినది. పోలీస్ మెన్స్ వెయిటింగ్ హాల్ పరిసరాలు మొత్తం పరిశీలించిన సిపి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, లైటింగ్ పెంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీసు ఉన్నతాధికారులతో కలిసి నూతనముగా ప్రారంభించిన హాల్ నందు సిబ్బందితో సమావేశమయ్యారు, ఈ సందర్భముగా ఇద్దరు సిబ్బంది మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అందుబాటులో లేని పోలీస్ మెన్స్ వెయిటింగ్ హాల్ ఏర్పాటు పట్ల తమ సంతోషం వ్యక్తం చేశారు, విధుల కోసం వేచి ఉండే సమయంలో ఈ హాల్ నందు విశ్రాంతి తీసుకొంటూ మరింత సమర్ధవంతముగా విధులు నిర్వహించుటకు సదరు హాల్ మాకు ఎంతో తోడ్పడుతుందని అందుకు సీపీకి మా హృదయపూర్వక శుభాకాంక్షలని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది నుండీ వచ్చిన అభ్యర్ధన మేరకు ఈ హాల్ సిద్ధం చేయాలనీ ఆలోచన వచ్చినదని, మీరు తాను ఇచ్చిన 7995095799 నెంబర్కు ఇతర అవసరమైన సదుపాయాలు కోసం తెలుపవచ్చని తెలిపారు. సిబ్బందికి అవసరమైనప్పుడు వారి సెలవులు వారికి ఇవ్వాలని, నేను నగర అధికారులు అందరికీ అడిగినప్పుడు సెలవులు ఇస్తున్నానని, అదేవిధముగా మీకు కూడా వారు సెలవులు ఇవ్వాలని, తమకు అర్హత ఉన్న సెలవులలో ఎవరికైనా అవసరమైనప్పుడు సెలవు ఇవ్వకపోతే తమకు తెలియజేయమని తెలిపారు. అదేవిధముగా వయస్సు ఎక్కువగా ఉన్న వారికి హెడ్ క్వార్టర్స్ కు దగ్గరలో విధులు వేయాలని, తక్కువ వయస్సు గల వారికి బందోబస్తు విధులు వేయాలని, హోం గార్డులకు యెటువంటి ట్రావెలింగ్ ఎలావెన్సులు లేనందున వీలైనంతవరకు వారి ఇళ్లకు దగ్గరలో విధులు వేయాలని తెలిపారు, సిబ్బంది అందరూ మూడు విషయాలు పాటించాలని మొదటిది ఆరోగ్యం అనీ, ఎల్లవేళలా ఆరోగ్యం సంరక్షించుకోవాలనీ రెండవది కుటుంబం అని, తగినంత సమయం కుటుంబానికి కేటాయించాలని, మూడవది విధులు అనీ, విధులలో ఉన్నంత వరకూ సమర్ధవంతముగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ నూతన పోలీస్ మెన్స్ వెయిటింగ్ హాల్ నందు ఏ.సి, ఫ్యాన్లు, టి.వి లను సక్రమముగా వినియోగిస్తూ విద్యుత్తును ఆదా చేయాలనీ, హాల్ ను సక్రమముగా నిర్వహించేందుకు కొందరిని నియమిస్తున్నామని తెలిపారు. అనంతరం హాల్ నిర్మాణం లో భాగమైన సిబ్బందిని సత్కరించి అభినందించారు.








## విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న

- బాసర విద్యాసంస్థలు
- ప్రభుత్వ సెలవు దినములో కాలేజ్ లు
- విద్యార్థులు పై ఒత్తిడి పెంచుతున్న బాసర విద్యాసంస్థలను అడ్డుకున్న ఎబివిపి







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 20 :** విద్యార్థులకి ప్రభుత్వం ఇచ్చిన పండగ సెలవు లును,విద్యార్థులు ప్రశాంతంగా తల్లిదండ్రులతో సమయం గడిపి పండగలు య్నొక్క ప్రాముఖ్య తలు తెలుసుకొనివ్వకుండా,విద్యార్థులు యొక్క స్వేచ్ఛాభావాని అణిచివేస్తూ విద్యార్థు లు పై ఒత్తిడి పెంచుతున్న బాసర విద్యార్థి సంస్థలు,నిన్నటకి నిన్న దసరా పండగ టైమ్ లో కూడా సెలవు లు ఇవ్వకుండ వారికి ఒత్తిడి తీసుకురావడంతో జిల్లా విద్యా శాఖ అధికారి అయిన ఆర్.ఐ.ఓ చెప్పినా బాసర యాజమా న్యం తిరుమారకపోవటంతో, స్వయంగా ఆర్.ఐ.ఓ వెళ్లి వార్నింగ్ ఇచ్చి కాలేజ్ క్లోజ్ చేపించారు,అయినప్పటికీ వారు యొక్క తీరు మారకుండా ఆదివారం కూడా కాలేజ్ నడుపు తూ విద్యార్థులు పై ఒత్తిడి పెంచుతున్న బాసర విద్యా సంస్థలు పైన యాజమాన్యం పైన ప్రభు త్వం కట్టిన చర్యలు తీసుకోవలసింది కోర్చున్నా ము అని అర్బన్ జిల్లా కన్వీనర్ ఉమ్మడి నితిన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ ఎఫ్ డి కన్వీనర్ లొడగల అచ్చిబాబు,రాష్ట్ర కో కన్వీనర్ రాయుడు నితిన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్ నల్లబెల్లి, నైదాన ధనుష్,సిరిపురపు వాసు, కంచుమూర్తి విష్ణు వర్ధన్,దార్ల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి తదితర ప్రాంతాల కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలి

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 20.** :భీమిలి నియోజకవర్గం అభివృద్ధి - ప్రధాన సమస్యల పరిష్కారం కోసం పెద్దిపాలెం చెన్నా ఫంక్షన్ హాల్లో అక్టోబర్ 25 వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా అధికారులతో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ తో పాటు జిల్లా అధికారులు ఇందులో పాల్గొంటారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెం దుతున్న మధురవాడ, ఆనందపురం, భీమిలి తదితర ప్రాంతాల కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాల్సి ఉంది. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నే షనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చే సమయానికి ఈ ప్రాంతాల్లో సమాంతరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి కూడా రూపకల్పన చేయాల్సిన ఆవశ్యకత ఉంది. వీటితో పాటు పెండింగ్ సమస్యల పరిష్కార వేదికగా ఈ సమావేశం భవిష్యత్ భీమిలి సహా విశాఖ సిటి అభివృద్ధికి దిశ నిర్దేశం చేస్తుంది.

## డా.ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ జాతీయ ప్రతిభా పురస్కార్ గ్రహీత డా.బూసి వెంకటస్వామి




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 20.** :దక్షిణాది రాష్ట్రాలలో అత్యంత ప్రతిభావంతు లైన,వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికిచ్చే డా ఏ పి జె అబ్దుల్ కలాం జాతీయ పురస్కారాన్ని ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగ ఆచా ర్యులు డా బూసి వెంకటస్వామి అందుకున్నా రు.ఆదివారం గుంటూరు ఏ సి కళాశాల ఆడిటో రియంలో యస్ పి యల్ టి వో ( సదరన్ ప్రైవే టు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ) ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో వెంకటస్వామికి అవార్డు ప్రధానం చేయబడింది.కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల యం.యల్.సీ కె.ఎస్.లక్ష్మ ణ రావు ,గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ,ఏ సి కళాశాల ప్రిన్సిపాల్ డా కె మోజేష్ ,మలినేని విద్యాసంస్థ ల డైరెక్టర్ మలి నేని పెరుమాళ్ళ ,అప్పుస్మా డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వరరావు,అప్సా డైరెక్టర్ మేకల రవీంద్ర బాబు చేతుల మీదగా ఈ అవార్డు అందుకున్నా రు.డా ఏ పి జె అబ్దుల్ కలామ్ జాతీయ ప్రతిభా పురస్కారం అందుకు న్న డా బూసి వెంకటస్వా మిని విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, తెలు గు విభాగ ఆచార్యులు ,పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు,తెలుగు సాహితీ, భాషాభిమా

# జి.వి.ఎం.సి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక





- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి.
- జి.వి.ఎం.సి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,అక్టోబ ర్ 20 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయా లలో "ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమం" 2024 అక్టోబరు 21 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంట ల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వ హించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జి.వి. ఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీ.వీ.ఎం.సీ విభాగా లకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు 21 వ తేదీ సోమవా రం ఉదయం 11.00 గంటల నుండి మధ్యా హ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవ చ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

## విశాఖ ఫార్మాసిటీ చొరవతో రహదారికి మరమ్మత్తులు.




- హర్షం వ్యక్తం చేసిన వాహనదారులు ఫార్మా ఉద్యోగులు.




**పరవాడ(పెన్ పవర్): అక్టోబర్ 20:** విశాఖ ఫార్మాసిటీ చొరవతో ఏలేరు కాలువ సమీపంలో ఉన్న రహదారికి ఆదివారం మరమ్మతులు చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో రహదారి బాగా గుంతలు పడిపోవడంతో వాహనదారులు, ఫార్మా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలిసిందే. వర్షం పడితే ఎక్కడ గుంత ఉందో తెలియక వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతుండటం గమనించిన విశాఖ ఫార్మాసిటీ యాజమాన్యం రహదారి మరమ్మత్తుకు నడుం బిగించారు. జెసిబి యంత్రాల సహాయంతో గుంతలను కాంక్రీట్ సిమెంట్ తో పూడ్చి రహదారి మరమ్మత్తులు చేపట్టారు. దీంతో వాహనదారులకు తాత్కాలికంగా ఉపశమనం లభించినట్లు అయింది. ఈ రహదారిలో ఫార్మా సిటీకి ఉపాధి నిమిత్తం వెళ్లే వందలాది ద్విచక్ర వాహన దారులు,కార్లలో ప్రయాణించే ఉద్యోగులు, భారీ వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. రహదారి మరమ్మతుకు సహృదయంతో ముందుకు వచ్చిన విశాఖ ఫార్మాసిటీ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా పలువురు ఫార్మా ఉద్యోగులు, వాహనదారులు అభినందించారు.

## పెబ్బంపల్లి గ్రామంలో సర్పంచ్ సారాధ్యంలో పల్లె పండగ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం అమ్మవారి దారకొండ పంచాయితీ పెద్దంపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ముర్ల సత్యవతి సారాధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాలు పల్లె పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఆగస్టు 23వ తేదీన గ్రామసభలు నిర్వహించి గ్రామసభలో తీసుకున్న తీర్మానాలను అనుసరించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పంచాయతీలలో పనులు చేపట్టటం శుభపరిణామమని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముర్ల చంటిబాబు ఉపాధి హామీ పథకం సిబ్బంది అప్పలనాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ సింహాచలం, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.శాంతి, బల్పర్ అసిస్టెంట్ శ్రీను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కోటి కిరణ్, వార్డు సభ్యులు కొండబాబు, కృష్ణ కాసులమ్మ, గ్రామస్తులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపడి.20 పశువులు బలి






- ఆర్థిక సాయానికై సర్పంచ్ దడాల రమేష్ వినతి

**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 20:** భారీవర్ష సమయంలో అకస్మాత్తుగా పడ్డ పిడుగు గిరిజన రైతుల పాలిట శాపం అయింది. మండలంలోని మారుమూల యు.చీడిపాలెం పంచాయితీ, శివారు గూడెం కొత్తవీధి మండలం దరి మందపల్లి లో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసి, అదే సమయంలో పిడుగు పడటంతో గ్రామానికి చెందిన 20 పశువులు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన జర్త పెంటయ్య యొక్క 2పశువులు, అలాగే

కాకూరు మూర్తి యొక్క 3,

జర్త బాలరాజు యొక్క 3,

కాకూరు రాంబాబు యొక్క 1,

జర్త అర్జున్ రావు యొక్క 1,

జర్త రామంజులు యొక్క 1

పలాసి చలపతి యొక్క 2 పశువులు, ఒక మేక,

జర్త లక్ష్మయ్య యొక్క 1,

జర్త బొబ్బిలి రాజు యొక్క 1 పశువు మృత్యువాత పడ్డాయి. కాగా పశువులు మృతి చెంది ఆర్థికంగా నష్టపోయిన గిరిజన రైతులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లను యు.చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్ కోరుతున్నారు.


## ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నేత రాజేష్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలానికి చెందిన వంచుల పంచాయితీ సర్పంచ్ వనపల కాసులమ్మ భర్త, సీనియర్ వైసీపీ నాయకులు వనపల రాజేష్ ఆదివారం పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజును చింతపల్లి మండలం బోడ కొండమ్మ గుడి వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆదివారం బోడ కొండమ్మ గుడికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు ఆయనను కలిశారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి


- 39 వ వార్డు అన్న ప్రసాద వితరణలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి





**విశాఖ దక్షిణం, పెన్ పవర్,అక్టోబర్ 20 :** శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా 39వార్డు చిలకపేట, లక్ష్మీ టాకీస్ యువకులు, మహిళలు ఏర్పాటు చేసిన మహా అన్నదానంలో మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలన్నారు. భగవంతునికి భక్తులకి సేవ చేయడం ఆత్మసంతృప్తినిస్తుందన్నారు. నిర్వాహకులు శ్రీ దుర్గా అమ్మవారికి నవరాత్రు లు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నా రన్నారు. వారికి తన వంతు సాయంగా ఈ అన్నదానానికి రూ.15,000లు విరాళం అందజేశామని చెప్పారు. శ్రీ దుర్గా దేవి అమ్మవారి కరుణాకటా క్షంతో ప్రజలందరికీ చేసే ప్రతి పనిలో విజయం సిద్ధించాలని ఆకాంక్షించారు. దక్షిణ నియోజకవ ర్గ ప్రజలకు కష్టాల నుండి గట్టెక్కాలని కోరారు. ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని, మళ్లీ రామరాజ్యం అమ్మవారి కృపతో వస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యు లు ఆదినారాయణ, ఆదిలక్ష్మి రాజేష్ ధనరాజు, అప్పలరాజు, గంగిరి నూకరాజు, దక్షిణ నియోజ కవర్గ మైనార్టీ అధ్యక్షులు ముజీబ్ ఖాన్, గనగళ్ల రామరాజు, ఆకుల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధర్ సేవలను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలి : ఎంపీడీవో, కుమార్.



**అనంతగిరి, పెన్ పవర్, అక్టోబర్ 20 :** మండలంలో ఈ నెల 22.10.2024 నుండి 25.10.2024 వరకు బొర్ర , కాశీపట్నం, జీనబాడు మరియు లుంగపర్తి గ్రామ సచివాలయల వద్ద ఆధార్ సేవలు ప్రారంభించడం జరుగుతుందనీ ఎంపీడీవో కుమార్ తెలిపారు. అదేవిధంగా అనంతగిరి, టోకూరు మరియు గుమ్మ కోట సచివాలయాల వద్ద కూడా ఆధార్ సేవాలు యదావిధిగా జరుగుతుందని ఈ పై తెలిపిన సచివాలయల పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది అందరూ కూడా మీ సచివాలయం పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ సమాచారం తెలియపరచి అందరూ కూడా ఆధార్ సేవలు వినియోగించుకొనెలా దృష్టి పెట్టాలని ప్రజలకు ఆధార్ కేంద్రాల వద్ద ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తగినని ఏర్పాట్లు చేయలని ఆదేశించారు.

# జర్రేలలో జిల్లా పరిషత్ నిధులతో సిసి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన





- ఐదు లక్షల నిధులు విడుదల చేసిన జడ్పీ చైర్ పర్సన్ సుభద్రకు కృతజ్ఞతలు
-జర్రేల పంచాయతీ సర్పంచ్ బొరగం భాగ్యవతి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 20:**మండలంలో గల జర్రేల పంచాయతీ కేంద్రంలో జిల్లా పరిషత్ నిధులు ఐదు లక్షల రూపాయలతో డ్రైనేజి నిర్మాణ పనులను ఆదివారం జర్రేల పంచాయితి సర్పంచ్ బోరగం భాగ్యవతి చేతులు మీదుగా కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా పంచాయతీ సర్పంచ్ భాగ్యవతి మాట్లాడుతూ.. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకుని వెళ్లడంతో ఆమె స్పందించి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని ఆమె అన్నారు. ఆ నిధులతో పనులు ప్రారంభిస్తున్నామని, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడితే సమస్య తీరుతుందన్నారు. నిధులు మంజూరు చేసిన జెడ్పి చైర్పర్సన్ సుభద్రకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పరశురామ్, నాగరాజు, ఎన్ సురేష్, రామరాజు, సీతమ్మ, భీమో, డోమ్బు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోటింగ్ షికారు పర్యాటకులకు ఎంతో ఉత్సాహపరుస్తుంది

● తాజంగి రిజర్వాయర్లో బోట్ షికారు చేసిన ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వర రాజు



**స్టాఫ్ రిపోర్టర్,చింతపల్లి,పెన్ పవర్,అక్టోబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు ఆదివారం చింతపల్లి మండలంలో ఆంధ్ర ఊటీగా ప్రసిద్ధిగాంచిన లంబసింగి, తాజంగి ప్రాంతాలలో పర్యటించారు.తాజంగి రిజర్వాయర్ లో బోట్ షికారు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ఊటీ కాశ్మీర్ గా ప్రసిద్ధి చెందిన లంబసింగి,తాజంగి రిజర్వాయర్ ఎప్పుడు పర్యాటకులతో కిటకిట లాడుతూ ఉందని,తాజంగి అందాలను తిలకించే పర్యాటకులు బోటు షికారు చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఒకటే బోటు ఉండటంతో పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంది. మంచి ఆదాయాన్ని అందిస్తున్న బోటింగ్ సేవలు పెంచి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే బోటింగ్ సేవలు పర్యాటకులను మరింత ఉత్సాపరుస్తుందని అన్నారు. ఐటీడీఏ అధికారులతో మాట్లాడి పర్యాటక ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తామని, మరో బోటు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని అన్నారు.

## సర్పంచ్ దుర్జో ఆధ్వర్యంలో చింతపల్లి క్యాంప్ వద్ద రచ్చబండ ప్రారంభం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సీలేరు పంచాయతీ చింతపల్లి క్యాంప్ గ్రామంలో స్థానిక సర్పంచ్ పాంగి దుర్జో ఆధ్వర్యంలో కూటమి నాయకుల సమక్షంలో రచ్చబండ నిర్మించి ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్జో మాట్లాడుతూ కొంతమంది నాయకులు కార్యక్రమాన్ని ముందుకు సాగించక అడ్డుపడి గ్రామాల మధ్య గొడవలు సృష్టించటం బాధాకరమని వాపోయారు. పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, కూటమి నాయకులు నక్క తిరుమలరావు, కుప్ప సన్యాసిరావు,బోర్ర కృష్ణ, కారే అప్పలరాజు, కాంగ్రెస్ నాయకులు కారే శ్రీను, వార్డు సభ్యులు పాపారావు, సచివాలయం సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## తాటి ఆకుల గూడెంలో గోకుల షెడ్డు కు శంకుస్థాపన

**జీలుగుమిల్లి ,పెన్ పవర్, అక్టోబర్ 20 :**పాడి రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీతో గోకుల షెడ్డులను నిర్మించు కొని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ సూచించారు. ఆదివారం తాటి ఆకుల గూడెం గ్రామంలో గోకుల షెడ్డు కు శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 25 వేల గోకుల షెడ్లను మొదటి దఫాగా మంజూరయ్యాయని ఆయన తెలిపారు. రైతుల అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,పోలవరం ఎమ్మెల్యే చి రి బాలరాజు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నా తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనమా రాంబాబు, జనసేన, టిడిపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, పీ అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను, బీసీ నాయకులు మేకల మంగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజీ లేని విప్లవ యోధుడు గద్దర్





● భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**భీమిలి ,పెన్ పవర్ ,అక్టోబర్ 20 :**విప్లవ ఉద్యమంలో రాజీ లేని పోరాటం చేసిన గద్దర్ ను అభ్యుదయ వాదులు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్ర విశ్వ కళాపరి షత్ బహుజన కళామండలి ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం టీ.ఎల్.ఎన్. సభా హాల్ లో ఆదివారం జరిగిన "ప్రజా యుద్ధనౌక గద్దర్ యాదిలో" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గద్దర్ పాటల శైలి జన బాహుళ్యానికి ఎంతో చేరువైందని పేర్కొన్నారు. జీవితమంతా సమా జహితాన్ని కోరుకున్న గద్దర్ ను ఆదర్శంగా తీసుకుని అనేకమంది అభినవ గద్దర్ లు వచ్చా రన్నారు. గద్దర్ అడుగుజాడల్లో నడుస్తున్న దేవీశ్రీ వంటి కొత్త తరాన్ని ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరసింహారావు, జాన్, ప్రేమానందం, ఎన్.విజయ్ మోహన్, గద్దర్ కుమార్తె వెన్నెల, టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఒకే రైతుకు చెందిన ఆరు పశువులు రెండు మేకలు మృతి







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివారం పలు ప్రాంతాలలో పిడుగులు పడి పలు మండలాలలో పశువులు మేకలు మృతి చెందాయి. గూడెం కొత్త వీధి మండలంలో వంచుల పంచాయతీ ఎల్లవరం గ్రామంలో గెమ్మెలి పండన్న అనే రైతు తన ఆవులను మేకలను గ్రామ సమీపంలో ఉన్న కొండలో మేత మేపుతుండగా ఆకస్మికంగా పిడుగు పడగా ఆరు పశువులు,రెండు మేకలు మృతి చెందాయి. పశు సంపదపై ఆధారపడి జీవిస్తున్న రైతు పండన్న యొక్క గోడ్లు మేకలు మృతి చెందటంతో రైతు తన జీవనాధారాన్ని కోల్పోయారు. సంఘటన స్థలానికి వైసిపి నాయకులు స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ భర్త వనపల రాజేష్ వెళ్లి పరిశీలించారు.పశువులను కోల్పోయిన రైతు పండన్నకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# చీమలపాడు గ్రామం కు సిమెంటు రహదారి నిర్మాణానికి కృషి చేస్తా.

### పాడేరు శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజు.

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 20:-** కిటుముల పంచాయతీ లోని చీమలపాడు గ్రామంలో 300 మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. ఆదివారం బోడ కొండమ్మ తల్లి ఆలయం వద్దకు వచ్చిన ఆయనకు చీమలపాడు గ్రామస్తులు గ్రామంలో నెలకొని ఉన్న రహదారి సమస్యపై వినతి పత్రం సమర్పించారు. తమ గ్రామంలో 300 మీటర్ల సిమెంట్ రహదారి నిర్మాణం కాకపోవడం వలన సమస్యలు తలెత్తుతున్నా యన్నారు. తమ గ్రామం నుండి బూసులు కోట వెళ్లే బీటీ రహదారి నుండి 300 మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణం కొరకు గ్రామ సభలలో ఎన్నిసార్లు తీర్మానాలు చేసి అధికారులకు సమర్పించినా నేటి వరకు స్పందన లేదన్నారు. తమరు స్పందించి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా తమ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ సిమెంటు రహదారి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు.



## బట్టి మామిడి వీధికి మంచినీటి సౌకర్యం- సర్పంచ్ కృష్ణవంశీ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ పెదవలస బట్టి మామిడి వీధిలో స్థానిక సర్పంచ్ పాంగి కృష్ణవంశీ,వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ మంచినీటి కుళాయిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి సరైన మంచినీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని పంచాయతీ ద్వారా మంచినీటి సమస్య తీర్చడం జరిగిందని అన్నారు. నీటిని వృధాగా కాకుండా చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు త్రినాథ్,దేశెట్టిరాంబాబు,ఈఓపిఆర్డి పాపారావు,పంచాయతీ సెక్రెటరీ బాలకృష్ణ,కూటమి నాయకులు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉన్న తాధికారుల పర్యవేక్షణలో కార్డన్ సెర్చ్.

● అసాంఘిక కార్యక్రమాలు నగరం నందు జరుగ కుండా ఉండేలా తగు చర్యలు
● పోలీసు కమిషనర్ డా.శంఖబ్రాత బాగ్చి,





**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 20. :** నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రాత బాగ్చి, ఐ.పి.ఎస్.ఆదేశాల మేరకు నగర పోలీసులు ఈ రోజు నగరంలో పలు ప్రాంతాల్లో తెల్లవారుజా మున కార్డన్ సెర్చ్ నిర్వహించారు.పోలీసు ఉన్న తాధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్డన్ సెర్చ్ యొక్క ముఖ్య ఉద్దేశం నగరం ఎల్ల పుడూ ప్రశాంతముగా ఉండేలా,ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నగరం నందు జరుగ కుండా ఉండేలా, అనుమానాస్పద ప్రాంతాల నూ, అనుమానిత వ్యక్తుల కొరకూ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకై,గంజాయి ఇతర మత్తు పదార్థాలు నగరంలో నిర్వీర్యం చేయడం కోసం, సరైన పత్రాలు లేని వాహనా లు, ఇతర చట్టవ్యతిరేక చర్యలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం.జోన్-01 నందు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 110 మంది సిబ్బందితో 62 టీంలుగానూ, జోన్-02 నందు గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో 50 మంది సిబ్బందితో 25 టీంలుగా ఏర్పడి ఈ కార్డన్ సెర్చ్ క్షుణ్ణంగా చేయబడినది.మొత్తంగా కమిషనరేట్ పరిధిలో 160 మంది సిబ్బందితో క్షుణ్ణంగా తని ఖీ చేసిన ఈ కార్డన్ సెర్చ్ నందు 43 ద్విచక్రవా హనాలు (సరైన ధ్రువ పత్రాలు/నెంబరు ప్లేట్ లేని) సీజ్ చేయడం జరిగినది.

## వడివడిగా 'ఉపాధి' తనిఖీలు, గ్రామ సభలు

నవంబర్ 2న సామాజిక తనిఖీలపై మండలస్థాయి ప్రజావేదిక




**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 20:** 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై ప్రస్తుతం గ్రామాలలో సామాజిక తనిఖీలు, గ్రామసభలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 16 నుంచి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో తనిఖీలు ప్రారంభించారు, ఈనెల 31 వరకు ఈ తనిఖీలు నిర్వహించి నవంబర్ 2వ తేదీన మండల స్థాయిలో సామాజిక తనిఖీలపై ప్రజా వేదిక నిర్వహించేందుకు అధికారులు తమ యొక్కమవుతున్నారు. ఇదిలా ఉండగా ఆదివారంతో మండలంలోని డౌనూరు, మర్రివాడ, యు. చీడిపాలెం, ఆర్ కొత్తూరు పంచాయతీలలో సామాజిక తనిఖీలు పూర్తి చేసి, గ్రామ సభలు కూడా నిర్వహించామని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్ తెలిపారు. కాగా పంచాయతీలలో ఉపాధి పనులపై జరుగుతున్న సామాజిక తనిఖీలు ఎటువంటి అపోహలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా సాగుతున్నట్టు ఆయన వివరించారు.

# జంతువుల కోసం విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవు.

- సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ ప్రజలకు అవగాహన.



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 20:** అటవిభూముల్లో,వ్యవసాయ క్షేత్రాల్లో మరియు జన సంచార ప్రదేశాల్లో ఎవరైనా అక్రమంగా లేక అనధికారంగా విద్యుత్ తీగలు అమర్చి మానవులు, జంతువులకు హాని కలిగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ వెంకటరమణఅన్నారు.కొయ్యూరు వారపు సంత లో మంప ఎస్ ఐ శంకరరావు,కొయ్యూరు ఎస్ఐ నాగార్జున లు సంతకు వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వారపు సంతలో జంతుబలి నేరం అక్రమ విద్యుత్ వాడకంతో జరిగే నష్టం పై బెనర్లతో ప్రదర్శించి తెలియజేసారు. మూగ జీవులను,జంతువులను చంపటం పై చోటు చేసుకునే పరిణామలపై ఏ విధమైన కేసులు ఉంటాయో తెలిపారు.అటవీ జంతువులకోసం కరెంట్ వైర్లు అమర్చరాదని దీని ద్వారా మన గిరిజనులను మనమే చంపుకుంటున్నమని సిఐ తెలిపారు.అలాగే ఏజెన్సీ లో గంజాయి పంట పండించిన అక్రమ రవాణా కు పాల్పడిన చట్ట రీత్యా అరెస్ట్ చేయటం తప్పదని మాంప ఎస్ఐ శంకరరావు వారపు సంతలో అవగాహన పర్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు,పలు గ్రామాల ప్రజలు,పాల్గొన్నారు.

# టిప్పర్ లారీ బ్రిడ్జిపై రాగానే కుప్పకూలిన వంతెన - తప్పిన పెను ప్రమాదం

- డైనీజోల దగ్గర ఘటన - ఎంపిటిసి చొరవతో బయటకు తీసిన వాహనం.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 20.** మండలంలో గల లబ్బూరు జంక్షన్ నుండి బరడ వెళ్లే మార్గంలో డైనిజోల దగ్గర శిధిలావస్థలో ఉన్న బ్రిడ్జ్ మీద ఇసుక లోడుతో టిప్పర్ లారీ వెళ్లడంతో బ్రిడ్జి కుంగిపోయి నేలకొరిగాయి. వివరాల్లోకెళ్ళితే లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో బిరిగూడ గ్రామం వద్ద జరుగుతున్న వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం ఓ భారీ టిప్పర్ లారీ ఇసుక లోడుతో అటుగా బ్రిడ్జి వద్దకు వెళ్లిన క్షణలోనే ఒక్కసారిగా కల్వర్టు కుప్ప కూలింది. దీంతో లారీ వెనుక భాగం క్రిందకు దిగిపోయి ముందు భాగం ఎత్తుకుపోవడంతో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రమాదం నుండి బయటపడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బరడ పంచాయతీ ఎంపిటిసి కోడ నబ్బో సంఘటన స్థలంలో చేరుకొని జెసిబి సహాయంతో లారీని బయటకు తీయించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి నబ్బో పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో జరుగుతున్న వంతెనాలు, గృహాలు, పలు నిర్మాణ పనులు జరుగుతుండడంతో నిత్యము భారీ వాహనాల రాకపోకలతో ఈ రహదారి రద్దీగా ఉంటుందన్నారు. చాలా ఏళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి కావడంతో శిధిలావస్థకు చేరి ఉండిందని, దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన స్పందన లేదన్నారు. నూతనంగా ఈ రహదారిలో తారు వేసిన, బ్రిడ్జి నిర్మాణం మాత్రం చేపట్టలేదన్నారు. ఈ రహదారిలో ప్రయాణం చేసే వాహన చోదకులు డైవర్షన్ చేసిన మార్గంలో ప్రయాణించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రెండువైపులా రాళ్ళు అడ్డంగా వేశామన్నారు. బరడ, లక్ష్మీపురం, బుంగాపుట్టు పంచాయతీల ప్రజలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# న్యాయమూర్తి విస్తృత పర్యటన.

- ట్రైబల్ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలను తనిఖీ.
- విద్యార్థుల మౌలిక వసతులు, భోజన మెనూ పై ఆరా.



**అనంతగిరి, పెన్ పవర్, అక్టోబర్ 20 :** అరకు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి స్వర్ణ ఆదివారము మండలంలో సుడిగాలి పర్యటన చేశారు ఈ పర్యటనలో భాగంగా గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహాలను విచారణ చేపట్టారు విచారణలో భాగంగా మండల మండల కేంద్రంలో గల గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలు 1 బాలికలు2జూనియర్ కాలేజ్ వసతి గృహం బాలురు గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తవలస,బొర్రా తోకూరు శివలింగపురం చిలకల గడ్డ గిరిజన వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల మౌలిక వసతులు పై అలాగే భోజన మెనూ అమలుపై విచారణ చేపట్టారు అనంతరం మౌలిక వసతుల కల్పనపై భోజనం మెనూ సక్రమంగా అమలు మౌలిక వసతులు నిర్వహణపై సరిగ్గా ఉన్నదో లేదో నేరుగా విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు ఈ పర్యటనలో గిరిజన సంక్షేమ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు

# జీవీఎంసీ రూ. 46 లక్షల 95 వేల అంచనా నిధులతో..





- ప్రహరీగోడ, బ్యాట్మెంటన్ కోర్టు, సిట్టింగ్ బెంచ్లు ఏర్పాటు

**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబర్ 20 :** జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ అధ్యక్షతన లక్ష్మీనగర్ పంచతత్వ పార్క్ నందు ప్రహరీ గోడ, బ్యాట్మెంటన్ కోర్టు, సిట్టింగ్ బెంచ్లను రూ.46 లక్షల 95 వేల జీవీఎంసీ అంచనా విలువతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు అధ్యక్షులు ఎలమంచిలి ప్రసాద్, జోనల్ కమిషనర్, ఇంజనీర్ సిబ్బంది మరియు నరవ పైడిరాజు, శివ, కర్బుజ్జి రమణ, జ్యోతి, గౌరీష్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీనివాస్ నగర్ కాలనీ మరియు లక్ష్మీ నగర్ అసోసియేషన్ అసోసియేషన్ మెంబర్స్ గణబాబుకి పుష్పగుచ్చమిచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

# పవన్ కల్యాణ్ కోసమై విజయవాడ టు కలకత్తా







**మధురవాడ పెన్ పవర్ అక్టోబర్ 20 :** పవన్ కల్యాణ్ కోసమై ఓ యువకుడు విజయవాడ టు కలకత్తా పాదయాత్ర చేపట్టాడు. 2024లో జరిగిన ఎన్నికల్లో 21/21 స్థానాల్లో జనసేన గెలుపొందడంతో విజయవాడ సింగ్నగర్కు చెందిన పేదల దుర్గా మల్లేశ్వర్ (మల్లి) విజయవాడ నుంచి పాదయాత్ర చేసి కలకత్తాలోని కాళీమాత దర్శనం చేసుకునేందుకు నిర్ణయించుకున్నాడు. ఈ యాత్రలో భాగంగా 9వ రోజు ఆదివారం ఉదయం విశాఖ జిల్లా, మధురవాడ జాతీయ రహదారి మారికవలస కూడలి వద్దకు చేరుకున్న దుర్గామల్లేశ్వర్కు స్థానిక 5వ వార్డు జనసేన అధ్యక్షులు దేవర శివ తమ మద్దతు తెలిపి, పాదయాత్ర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గా మల్లేశ్వర్ను అభినందించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బొద్దపు గోవింద్, సంతోష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో మా గోడును ఎవరూ పట్టించుకోలేదు





**కాకరపాడు గ్రామస్తుల ఆవేదన**

**కాకరపాడు గ్రామాన్ని సందర్శించిన జనసేన నాయకులు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ కాకరపాడు గ్రామాన్ని ఆదివారం జనసేన పార్టీ నాయకులు గ్రామస్తుల కోరిక మేరకు సందర్శించారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్య రోడ్డు మరియు నీటి సమస్య ఇంకా అనేక ఇతర సమస్యలను గురించి జనసేన నాయకులకు తెలియపరుస్తూ గత ప్రభుత్వానికి మేము నమ్మి ఓట్లు వేసి గెలిపించినందుకు మా గ్రామానికి ఎటువంటి అభివృద్ధి చేయలేదు అని తెలిపారు.మా గ్రామానికి ప్రధాన సమస్య రోడ్డు, అత్యవసర సమయంలో ఆస్పత్రికి వెళ్లాలంటే సరైన రోడ్డు సౌకర్యం లేక సుమారు మూడు కిలోమీటర్ల వరకు డోలిమోతలలో మోయాల్సి వస్తుంది. నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలన్న నరకయాతన పడుతున్నాం అని తెలిపారు. మా సమస్యను గత ప్రభుత్వా నాయకులకు తెలియపరిచినప్పటికీ మా గోడును ఎవరూ పట్టించుకోలేదు.మా యొక్క సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని జనసేన పార్టీ మండల నాయకులకు తెలియజేయడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా బాధ్యత తీసుకుంటామని గ్రామస్తులకు తెలియపరిచారు. జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలను నెరవేర్చుడానికి ప్రతి గ్రామానికి పర్యటన చేసి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను వెలికి తీసి ప్రజల పక్షాన ముందుంటాం అన్నారు.అలాగేగ్రామంలో ఏ సమస్య వచ్చిన మా దృష్టికి తెలియపరిస్తే జనసేన పార్టీ మీకు అండగా ఉంటుంది అని తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు,జనసేన పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొయ్యం ఇమ్మానియేల్( సిద్దు), జనసేన పార్టీ మండల బూత్ కన్వీనర్ గడుతూరి పరమేశ్వరరావు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు సురకత్తి నాగేశ్వరరావు,జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు వంతల చంటిబాబు,గ్రామ పెద్దలు కాకరి బాలన్న,కాకరి మహేష్, మామిడి భీమన్న, కాకరి మల్లేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ మోడల్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ బహుకరణ





-శారదనికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ చెండా మత్యరాజు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 20.** జవహర్ నవోదయ, సైనిక్ పాఠశాల, ఏకలవ్య, ఎన్ఎంఎంఎస్, ఎన్టిఎస్సి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన సంస్థ యాజమాన్యాల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో గల శారదా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 90 మంది విద్యార్థులకు మోడల్ పరీక్షలు నిర్వహించినట్లు శారదా నికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ చెండా మత్స్యరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థుల యొక్క విద్యా నైపుణ్యాలను వెలికి తీసేందుకు పోటీ పరీక్షల్లో అర్హత సాధించేందుకు మోడల్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఆదివారం ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు నిర్వహించిన పరీక్షలు 90 మంది విద్యార్థులు హాజరుకాగా 11 మంది విద్యార్థులకు 50 మార్కుల పైనే మార్కులు వచ్చాయని తెలిపారు. పరీక్షల్లో ప్రతిభా చాటిన విద్యార్థులు బి.రిత్విక, ఆర్.జగదీష్, కె.నవతేజ్, పి.ఝాన్సీరాణి, కె.సందీప్, ఎల్.అమృతలకు సంస్థ యాజమాన్యం అందించిన మెడల్స్ ,బహుమతులను విద్యార్థుల తల్లితండ్రుల చేతుల మీదుగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,మాణిక్యం,దోంబ్రు, సూర్య, శారదా నికేతన్ పాఠశాల సిబ్బంది, కె ప్రకాష్ లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై కూటమి నాయకుల వైఖరి ఏమిటి

బీసీవై పార్టీ పాడేరు ఇంచార్జ్ కిల్లో రాజన్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్ అక్టోబర్ 20:** బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై కూటమి నాయకుల వైఖరి ఏమిటి అని బీసీవై పార్టీ పాడేరు ఇన్చార్జ్ కిల్లో రాజన్ కూటమి ప్రభుత్వానికి ప్రశ్నించారు.గతంలో 2017లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు తీర్మానించగా గిరిజన నాయకులు,ప్రతిపక్ష నాయకులు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తే తీర్మానాన్ని వెనక్కు తీసుకోవడం జరిగింది అని, మళ్లీ 2019లో వైసిపి అధికారంలోకి రాగానే ఈ తంతు మళ్లీ మొదలుపెట్టిందని, గిరిజన నాయకులు మరియు టిడిపి నాయకులు సైతం వైసిపి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకోవచ్చారు.తీర్మానాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రావడంతో ఈ తీర్మానంపై కూటమి నాయకుల వైఖరి ఏమిటో బహిరంగ ప్రకటన చేయాలి అని కోరారు.వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం పావులు కదుపుతున్న, కూటమిలో ఉన్న గిరిజన నాయకులు కనీసం స్పందించకపోవడం విడ్డూరం అన్నారు. జాతి శ్రేయస్సు ముఖ్యమా,లేక మీ పదవిలే ముఖ్యమా ఆలోచన చేయాలని అన్నారు. జాతి ఉంది కాబట్టే మీకు పదవులు వరించాయి అనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. వైసిపి పాలన హయాంలో చొక్కాలు చించుకొని నిరసన తెలియజేసిన టిడిపి నాయకులు తమ ప్రభుత్వం వచ్చాక మౌనం పాటించడంలో గల ఆంతర్యం ఏమి దాగి ఉందోనని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో కూటమి హామీ మేరకు బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చటానికి ఏపీ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రకటించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంత్రి ప్రకటనపై గిరిజన ఎంపీ ఎమ్మెల్యేలు కూటమి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తమ వైఖరి ఏమిటో బహిరంగ ప్రకటన చేయాలి అని డిమాండ్ చేశారు.

# వనుగుమ్మ పంచాయతీ తర్లగూడ లో"పల్లె పండుగ"

- ఉపాధి హామీ ద్వారా ఖండిత కందకాలు పనులకు శ్రీకారం
- ముంచంగిపుట్టు వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, సర్పంచ్ మిల్కీ.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 20.** గ్రామాలలో అభివృద్ధి పనులకు అంకురార్పణ చేసే పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం వనుగుమ్మ పంచాయతీ, తర్లగూడ గ్రామంలో ఘనంగా జరిగాయి. వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్ మిల్కీ లు ఆదివారం ఖండిత కందకాలు పనులకు పూజా కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను "పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు" పేరిట గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనుల్ని పంచాయతీ పరిధిలో చేపడుతున్నమన్నారు. ఇందులో భాగంగా తర్లగూడ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో ఖండిత కందకాల పనులు ప్రారంభించామన్నారు. పల్లె పండుగతో పంచాయతీ పరిధి గ్రామాలలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రైతులకు ఉపయోగపడేలా ఇంకుడు గుంతలు, పలు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టి ఏ సుఖదేవ్, విఆర్పి హరి బందు, వైసిపి నేతలు లక్ష్మీనారాయణ, ధన్య, దేవా, సుబ్బారావు, రాజారావు, తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు.